# తెలంగాణ, ఏపీల్లో 53 జూనియర్ సివిల్ జడ్జి పోస్టుల భర్తీ

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** తెలంగాణ , ఏపీ రాష్ట్రాల్లోని దిగువ కోర్టుల్లో ఖాళీగా ఉన్న జూనియర్ సివిల్ జడ్జి(జేసీజే) పోస్టులను ఉమ్మడి హైకోర్టు నోటిఫై చేసింది. ఈ ఏడాది ఇరు రాష్ట్రాల్లో మొత్తం 53 పోస్టులు భర్తీ చేసే అవకాశం ఉందని నోటిఫికేషన్ జారీచేసింది. ప్రత్యక్ష పద్ధతిలో 43, బదిలీల ఆధారంగా 10 పోస్టులను భర్తీ చేసే అవకాశం ఉన్నది. ఈ ఏడాది జనవరిలో జారీ చేసిన నోటిఫికేషన్‌కు రీనోటిఫై చేస్తూ రిజిస్ట్రార్ (రిక్రూట్‌మెంట్) బుధవారం నోటిఫికేషన్ జారీచేశారు.